విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 31, అక్టోబర్ 2024

అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ

విశాలాంధ్ర - నంద్యాల: ఆర్మ్ రిజర్వ్ డీఎస్పీ శ్రీని వాసులు ఆధ్వర్యం లో నంద్యాల పట్టణం నందు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినో త్సవ వారోత్స వాల్లో భాగంగా విధినిర్వహణలో మరణించిన పోలీసు అమరవీరులకి నివాళులు అర్పిస్తూ క్యాండిల్ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని పోలీస్ అధికారులు వారి సిబ్బంది క్యాండిల్స్ ను చేతపట్టుకొని శ్రీనివాస సెంటర్ నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ ముందుకు సాగింది.ర్యాలీ ప్రారంభం నుండి గాంధీ చౌక్ చేరేంతవరకు భారత్ మాతాకి జై అంటూ నినాదాలతో మారుమ్రోగింది. అనంతరం ర్యాలీ గాంధీ చౌక్ చేరిన తర్వాత నంద్యాల జిల్లాలో అమరవీరులైన పోలీసులకు నివాళులు అర్పిస్తూ పోలీసు అమర వీరులకు జోహార్ అంటూ నినాదాలతో గాంధీచౌక్ మారుమొగింది.

పెండింగ్‌లో ఉన్న మంచినీటి పథకాలను పూర్తి చేయాలి

విశాలాంధ్ర - నంద్యాల : అలగనూరు రిజర్వాయర్ పూర్తికి జిల్లా కలెక్టర్ తీసుకున్న చొరవ హర్షణీయమని, పెండింగ్‌లో ఉన్న మంచినీటి పథకాలను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు కోరారు. బుధవారం సీపీఐ బృంధం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అలగనూరు రిజర్వాయ ర్‌కు 2018లో గండిపడగా అప్పటి పాలకుల నిర్లక్ష్యం వల్ల గత నాలు గేళ్లుగా నిరుపయోగంగా మారి రైతులకు ఆవేదన గురి చేసిందన్నారు. జిల్లా కలెక్టర్ రిజర్వాయర్ ను సందర్శించి రూ.32 కోట్లతో మరమ్మత్తులు చేపట్టడం హర్షణీయ మన్నారు. రూ.120 కోట్లతో చేప ట్టిన మంచినీటి పథకం నిరువ యోగంగా మారిందని, అప్పటి పాలకుల నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారిందన్నారు. ఇప్పటి ప్రభుత్వమైనా నిధులను వెచ్చించి, నందికొట్కూరు ప్రాంతంలో నిలిచిపోయిన మంచి నిటి పథకాన్ని వేగ వంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి

విశాలాంధ్ర-డోన్ రూరల్: ఆంధ్రప్రదేశ్ వ్యవ సాయ కార్మిక సంఘం డోన్ మండలం లోని స్థానికనక్కి రామన్న భవనంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశ అధ్యక్షునిగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు విజయుడు అధ్యక్షతన ఏర్పాటైంది. ఈ సమా వేశానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కె.రాధాకృష్ణ హాజరయ్యారు. ఈ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ మద్యం ధరలు తగ్గించామని గొప్పలు చెప్పుకోవడం కాదని, పేదలపై భారాలు మోపు కుండా విద్యుత్ చార్జీలు పెంచవద్దన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయ త్నించాలని కోరారు. ఇప్పటికే రాష్ట్రంలో పేదలు ఆర్థికంగా చితికిపోయారని సూపర్ సిక్స్ హామీలు అమలుపరిస్తే వారికి ఎంతో కొంత ఆర్థికంగా వెసులుబాటు కలుగుతుందన్నారు. నవంబర్ 18న గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఐదు లక్షల ఆర్థిక సాయం ప్రకటించాలని కోరుతూ గ్రామ సచివాలయం ముందు సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, మండల కార్యదర్శి బి.నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మోటా రాముడు, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, పాపారాయుడు, మనోహర్ కుమార్, కొండయ్య, సుధాకర్ తదితర పాల్గొన్నారు.

నూతన బ్రిడ్జిని త్వరగా పూర్తి చేయండి : సీపీఐ

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: పట్టణ శివారు ప్రాంతంలో కుందు నది, మద్దిలేరు వాగు పై నిర్మిస్తున్న నూతన బ్రిడ్జిని త్వరగా పూర్తి చేయాలని నంద్యాల సీపీఐ పట్టణ కార్యదర్శి కే.ప్రసాద్, నందమూరి నగర్ శాఖ కార్యదర్శి హుస్సేన్‌సాలు డిమాండ్ చేశారు. బుధవారం నిర్మాణంలో ఉన్న నూతన బ్రిడ్జిని సీపీఐ బృందం పరిశీలి ంచింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల కిందట నూతన బ్రిడ్జి నిర్మాణానికి అప్పటి ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రీకారం చుట్టారన్నారు. పట్టణం నుండి నందమూరి నగర్ వెళ్లే రహదారిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు బ్రిడ్జిని శంకుస్థాపన చేశారని, ఇప్పటివరకు బ్రిడ్జి పూర్తి కాలేదన్నారు. వందేళ్ల కిందట నిర్మించిన పాత బ్రిడ్జి శిథిలావస్థకు చేరి రాకపోకలకు అంతరాయం కలుగుతుంద న్నారు. రాణి, మహరాణి థియేటర్స్ సమీపంలో ప్రతివారం గొర్రెలు, మేకల సంత జరుగుతుండడం వల్ల వాహనాలు వస్తుంటాయని, దీంతో పాత బ్రిడ్జి ఏప్పుడు కూలుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. నూతన బ్రిడ్జిని త్వరగా పూర్తి చేయాలన్న ఉద్దేశం అధికారుల్లో లేదన్నారు. ఈ రహదారి గుండా నంద మూరి నగర్, వైఎస్సార్ నగర్, పులిమద్ది, రాయ మాల్పురం, మునగాల, పోలూరు గ్రామాల ప్రజలు రాకపోకలు కొనసాగిస్తుం టారని తెలిపారు. వందేళ్ల కిందట నిర్మించిన బ్రిడ్జి ఏప్పుడు కులుతుందో తెలియని పరిస్థితి దాపురించిందని వారన్నారు. ప్రస్తుతం రెండు నెలల క్రితం న్యాయశాఖ, ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫారుక్ రెండు బ్రిడ్జిలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కళ్యాణ్, జోసఫ్, చిన్న, వెంకటేశ్వర్లు, రాజు, మా భాష, తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.30.23 లక్షలు

విశాలాంధ్ర - మహానంది: మహానంది దేవస్థానంలో కానుకల హుండీ లెక్కిం పు ద్వారా రూ.30,23,514 ఆదా యం వచ్చినట్లు ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధ వారం ఈవో మాట్లాడుతూ ప్రధాన ఆలయాల్లో భక్తులు 50 రోజులపాటు సమర్పించిన, హుండీ కానుకలను అభిషేక మండపంలో సిబ్బందితో లెక్కించామన్నారు. స్వామి, అమ్మవారి ఆలయాలలోని హుండీలతోపాటు ఉభయ దేవాలయాల ఉండి లెక్కింపు నిర్వహించగా మహానంది దేవస్థా నానికి రూ.30,23,514 లక్షలు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖా నంద్యాల డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సి.సురేఖ, మహానంది దేవస్థానం ఏఈఓ మధు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు, ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్స్, భ్రమరాంబిక, తిరుమల బాలాజీ, బాలాజీ సేవా సమితి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో మిరియాల దాసుకు సన్మానం

విశాలాంధ్ర - ఆత్మకూర్ రూరల్ : పేద ప్రజల సమస్యల పట్ల స్పందించిన ఆర్డీవో మిరియాల దాసును సీపీఐ బృంధం ఘనంగా సన్మానించారు. మృదుస్వభావి, స్నేహశీలి నంది కొట్కూరు, ఆత్మకూరు నియోజకవర్గంలో ఉన్న పేద ప్రజల సమస్యల పట్ల స్పందించి, ఇళ్ల స్థలాలు మౌలిక సదుపాయాల కోసం కృషిచేసిన సీపీఐ ఆందోళనకి స్పందించి సమస్యలు పరిష్కరించి, సహకరించిన ఆత్మకూరు ఆర్డీవో మిర్యాలదాసు పదవి విరమణ సందర్భంగా పూల మాల, శాలుతో సన్మానించారు. సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు, ఆత్మకూరు తాలూకా కార్యదర్శి టి.ప్రతాప్ తదితరులు.

అలీషా ఖాద్రీ ఉరుసుకు రూ.10 వేల విరాళం

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: పట్టణానికి చెందిన అడ్వకేట్, గాలే సాహెబ్ అల్లిహుస్సేన్ సంజామల గ్రామంలోని రంగరాజుపేటలో వెల సిన మౌలా సుల్తాన్ అలీ షా ఖాద్రి దర్గాకు ఉరు సు సందర్భంగా, దర్గా పీఠాధిపతి దస్తగిరి స్వాములు గాలేసాహెబ్ అల్లిహుస్సేన్ బుధవారం వద్దకు రూ.10 వేల విరాళం చేశారు. గతంలో దర్గా రీమోడిలేషన్ కోసం రూ.40 వేల ఆర్థిక సహాయం చేశారని దర్గా పీఠాధిపతి దస్తగిరి స్వామి తెలిపారు. అఫ్రిద్, అన్సర్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

స్వీయ సత్ప్రవర్తన ద్వారానే అవినీతి నిర్మూలన

విశాలాంధ్ర-నంద్యాల: అవినీతిని అంతమొం దించే ప్రక్రియ స్వీయ సత్ప్రవర్తన ద్వారానే సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజ కుమారి ఉద్ఘాటించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, విజిలెన్స్ ఇంచార్జ్ డీఎస్పీ కృష్ణారెడ్డి, జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వారంలో భాగంగా ఈ ఏడాది అక్టోబర్ 28 నుండి నవంబర్ 3 తేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ ఏడాది దేశం శ్రేయస్సు కోసం సమగ్రత, సంస్కృతి అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ బియ్యం రకరకాలుగా గ్రౌండింగ్ చేయడం వల్ల ప్రభుత్వానికి కేజీకి రూ.40 ఖర్చవుతుందని, ఈ బియ్యాన్ని సక్రమంగా వినియోగించుకోకుండా తక్కువ రేటుకు విక్రయించడం లాంటి వ్యత్యాసాలకు స్వస్తి పలికి సరి చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఉదహరించారు. నకిలీ విత్తనాలు, రసాయనిక ఎరువులతో రైతులు రైతులనే మోసం చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలతో సంబంధం లేకుండా అవినీతిని ప్రోత్సహిస్తూ పనులు చేయించుకునే పరిస్థితి నెల కొనిందన్నారు. ప్రతి సంస్థలో విజిలెన్స్ విభాగం ఉన్నప్పటికీ మన దృక్పథం మార్చుకోనంతవరకు అవినీతి కొనసాగుతూనే ఉంటుందన్నారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ అవినీతి నిర్మూలన గురించి విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించుకోవడం దురదృష్ట కరమన్నారు. అవినీతిపై భారత ప్రభుత్వం వారోత్సవాలు నిర్వహిస్తున్నప్పటికీ తెలిసి తెలిసి తప్పులు చేయడం జరుగుతోందన్నారు. అంతకుముందు విజిలెన్స్ ఇన్చార్జి డీఎస్పీ కృష్ణారెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవినీతి నియంత్రణపై అధికారులలో అవగాహన కల్పించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

విశాలాంధ్ర-అవుకు: అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి అని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండలాధ్యక్షుడు చల్లా రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమా వేశానికి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఇవ్వనంత అత్యధిక మెజార్టీ స్థానాలతో ప్రజలు కూటమికి విజయాన్ని అందించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహచర మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఎన్ని సమస్యలు వచ్చినా సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పు లను అధిగమించి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రోడ్లపై ఏర్పడిన చిన్న గుంతలను పూడ్చలేదని, నడవలేని పరిస్థితి నెలకొందన్నారు. వైద్యుల పనితీరు ప్రశంసనీయమన్నారు. అనంతరం సభలో ఈ శాఖకు సంబంధించిన అధికారులు పురోగతిని వివరించారు. ఆర్ అండ్ బీ ఈఈ శ్రీధర్ రెడ్డి, ఎస్ఆర్‌బీసీ ఇ.సురేష్ బాబు, హౌసింగ్ ఈఈ కృష్ణారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ మధుసూదన్, ట్రాన్స్కో ఏడీ సతీష్ కుమార్ రెడ్డి, ఐసీడీఎస్ సీడీపీవో ఉమా మహేశ్వరమ్మ, తహశీల్దార్ సువర్ణాదేవి, మండల అభివృద్ధి అధికారి వెంగన్న,సిహెచ్సి సూపరింటెంట్ డాక్టర్ అభినయ్, ఉప్పలపాడు ప్రాథమిక వైద్యులు డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ యమున, విద్యాధి కారులు శ్రీధర్ రావు, వెంకటేశ్వర్ రెడ్డి, పశు వైద్యాధికారి డాక్టర్ భారతి దేవి, వ్యవసాయ అధికారి అబ్దుల్‌హక్, ఏఈలు పకీరయ్య, కృష్ణారెడ్డి, కిరణ్ బాబు, కరీ ముల్లా, ఐసిడిఎస్ సూపర్వైజర్లు శివమ్మ, పావని ఎన్ఆర్జిఎస్ ఏపీవో హనీఫా, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మతోన్మాది నరసింహా నంద్ సరస్వతిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ బుధవారం ఆళ్లగడ్డ జేఏసీ కన్వీనర్ బీరువాల భాష అలియాస్ హుస్సేన్ వలి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ డిఎస్‌పి రవికుమార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ జేఏసీ కన్వీనర్ బీరువాల భాష మాట్లాడుతూ సెక్యులర్ దేశమైన భారత దేశంలో మతోన్మాదు లకు స్థానం లేదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి ముస్లింల మనోభావాలను దెబ్బతీసిన యూపీ రాష్ట్రంలోని ఘజియాబాద్‌కు చెందిన మతోన్మాది నరసింహానంద్ సరస్వతి పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అతడి వ్యాఖ్య లతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులు మానసికంగా కృంగి పోయి, మనోభావాలు దెబ్బతిని ఆగ్రహా వేశాలకుగురై ఉన్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలకు స్వాంతన చేకూ ర్చాలని డీఎస్పీని బీరువాళ్ళ బాష కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన డి.ఎస్.పి రవికుమార్ ఈ ఫిర్యాదుపైతప్ప కుండా చర్యలు తీసుకుంటామని ఆళ్లగడ్డ జేఏసీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్య్ర కమంలో ఆళ్లగడ్డ జేఏసీ సభ్యులు గౌస్‌పీర్, మసీఉల్లా, అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

అవుకు ప్రజల రుణం మరువలేనిది

విశాలాంధ్ర-అవుకు: మండల ప్రజల రుణం మరువలేనిదని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. బుధవారం అవుకు పట్టణంలోని ఎస్సీ కాలనీలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమానికి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీసీ రోడ్డు భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. ఎస్సీ కాలనీలోని మారెమ్మ ఆలయంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వ హించారు. అనంతరం రూ.60 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి మంత్రి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు చల్లా విజయభాస్కర్ రెడ్డి, కాటసాని చంద్రశేఖర్ రెడ్డి, మండల నాయకులు ఉగ్రసేనారెడ్డి, కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, మోట్ల రామిరెడ్డి, వెంకటరమణ నాయక్‌లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అవుకు పట్టణ ప్రజల రుణం మర్చిపోలేనిదన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా ఎస్సీ కాలనీలోని సిసి రోడ్డు నిర్మాణంతో శ్రీకారం చుట్టానన్నారు. ప్రణాళికాబద్ధంగా అన్ని కార్య క్రమాలు పూర్తి చేస్తానని, ఎన్నికల సమయంలో ప్రతి వీధి తిరిగానని, అన్ని సమస్యలు తనకు తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంద గురమ్మ, మారం భాస్కర్ రెడ్డి, వంగల పరమేశ్వర్ రెడ్డి, మారం పుల్లారెడ్డి, బత్తిని మదిలేటి, దంతెల రమణ, తిక్కన్న, అరుణ్ కుమార్ నాయక్, వెంకట్ రాముడు నాయక్, జయశివుడు పాల్గొన్నారు.

తెలుగుగంగ కాలువలో నాలుగు రోజులుగా గాలిపు

విశాలాంధ్ర - శిరివెళ్ల: మండల పరిధిలోని మహ దేవపురం గ్రామానికి చెందిన దళిత యువకుడి ఆచూకీ గత నాలుగు రోజులుగా తెలుగుగంగ ప్రధాన కాలువలో గాలింపు చర్యలు చేపడుతు న్నప్పటికి ఆచూకీ లభ్యం కాలేదని బాధిత కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు. మహాదేవపురం గ్రామ దళిత యువకుడు గోస సుధాకర్26 తెలుగుగంగ కాలువ వద్దకు మిత్రులతో కలిసి వెళ్లి గల్లంతు అయ్యాడా లేక ప్రమాదవశాత్తు మరణించాడ లేక ఇంకేమైనా జరగరాని సంఘటన జరిగిందా అని బాధిత కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. తెలుగుగంగ ప్రధాన కాలువ లో నాలుగు రోజులుగా బంధు మిత్రులు కుటుంబ సభ్యులు గాలింపు చర్యలు చేపట్టినా ఆచూకీ లభ్యం కాలేదని బుదవారం విలేకరుల ముందు విలపించారు. గత ఆదివారం శిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామంలోని దళిత యువకుడు తన నివాసం వద్ద ఉండగా గ్రామానికి చెందిన కొందరు యువకులు సరదాగా పార్టీ అంటూ తెలుగుగంగ ప్రధాన కాలువ కట్ట వద్దకు పిలుచు కొని వెళ్లినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. గత నాలుగు రోజులుగా నిద్రాహారాలు మాని గాలింపు చర్యలు చేపట్టినా ఆచూకీ లభ్యం కాలేదని బాధిత దళిత కుటుంబ సభ్యులు విలపించారు. శిరివెళ్ల, మహనంది పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశామని,ఆచూకీ లభ్యం కాలేదన్నారు.

'రీ సర్వేలపై గ్రామసభ..

విశాలాంధ్ర - చాగలమర్రి: మండలం లోని పెద్దవంగలి గ్రామంలో మండల సర్వేయర్ మద్దిలేటి బుధవారం రీసర్వేపై గ్రామసభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా భూమి తక్కువ పడటం, ఎక్కువగా పడటం, ఒకరి భూమి ఇంకొకరికి ఆన్‌లైన్లో ఎక్కటం వంటి వాటిపై పలు అర్జీలు తీసుకోవటం జరిగిందని తెలిపారు. సర్పంచ్ బంగారు షరీఫ్, టీడీపీ నాయకులు ఓబయ్య,నర్సయ్య,పాలషరీఫ్, విఆర్ఓలు ఇమాం బాష, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

రక్త దానం ప్రాణ దానంతో సమానం

విశాలాంధ్ర - డోన్ రూరల్: రక్త దానం చేసిన వారు ప్రాణదానం చేసినట్టు అని డీఎస్పీ శ్రీనివాసులు, కోట్ల రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. పోలీస్ అమర వీరుల దినోత్సవం సందర్భంగా రక్త దాన శిబిరం డోన్ క్లబ్ నందు 239 మంది రక్త దానం ఇవ్వడం సంతోషమని అన్నారు. అనేక మంది రక్త దాతల సహకారంతో పునరుజ్జీవం పొందారని వారంతా రక్త దాతలకు రుణపడి ఉండాలని తెలిపారు.ఈ కార్య క్రమంలో సీఐలు ఇంతియాజ్ బాష, రాకేష్, ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి, కేశన్న గౌడ్, సుధీష్, హరికిషన్, కిరణ్ యాదవ్, స్ఫూర్తి మధు, రెడ్ క్రాస్, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం : కర్నూలు రేంజ్ డీఐజీ

విశాలాంధ్ర - నంద్యాల: నేర నివారణ, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా చర్యలు తీసుకోవాలని కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశించారు. కర్నూలు రేంజ్ డీఐజీ జిల్లా సాయుధ బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని నాలుగు సబ్ డివిజన్‌ల డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో డీఐజీ, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాలు నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో నంద్యాల,ఆత్మకూరు, డోన్,ఆళ్లగడ్డ సబ్ డివిజన్ లో దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి సమీక్షించారు. సబ్ డివిజన్‌ల వారీగా పోలీస్ స్టేషన్లలో కేసుల పెండింగ్‌కు గల కారణాలను అడిగి తెలుసుకొని అందుబాటులోని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్ ఫైల్ చేయ్యాలని ఆదేశించారు. రాబరీ, డెకాయిటి మొదలగు గ్రేవ్ కేసుల పై దర్యాప్తులు పకడ్బందీగా ఉండి సాక్షాదారాలు నిరూపించి బాడితునికి న్యాయం జరిగేలా పోలీసు ప్రతిష్ట పెంచే విదంగా చర్యలు తీసుకోవాలన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదుతో కార్యకర్తకు భరోసా

విశాలాంధ్ర-పాణ్యం: పార్టీ కుటుంబ సభ్యులకు టీడీపీ సభ్యత్వంతో ఆదరణ అని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని టీడీపీ కార్యాలయంనందు మండలంలోని నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ కార్డు ఉండటం వలన కుటుంబంలోని ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ కలిగి ఉంటుందన్నారు. పార్టీ సభ్యత్వానికి వంద రూపా యలు చెల్లించి సభ్యత్వం పొందాలని ప్రమాదవశాత్తు జరిగిన నష్టానికి ఐదు లక్షల రూపాయల వరకు భీమా ఉంటుందన్నారు. మండల అధ్యక్షుడు జయరామి రెడ్డి, ఎంపీటీసీలు,రంగ రమేష్, భాస్కర్ రెడ్డి, రాంపుల్లారెడ్డి, శివ శంకర్ రెడ్డి,రమణమూర్తి, గోవింద్ రెడ్డి, లాయర్ బాబు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసుపై అడిషనల్ ఎస్పీ విచారణ..

విశాలాంధ్ర-పాణ్యం: మండల కేంద్రమైన పాణ్యంలో ఎస్సీ, ఎస్టీ కేసును విచారణ చేపట్టినట్లు నంద్యాల అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసు విచా రణ నిమిత్తం బుధవారం అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు గొడవ జరిగిన ప్రదేశంకి వెళ్లి గొడవకు సంబంధించిన పలు అంశాలపై విచారణ చేపట్టారు. గతంలో పాణ్యం పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేసిన అడిషనల్ ఎస్పీ యుగం ధర్ బాబు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం శిథిలావస్థలో ఉన్న పోలీస్ క్వార్టర్స్‌ను పరిశీలించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సీఐ కిరణ్ కుమార్ రెడ్డి,ఎస్సై నరేంద్రకుమార్ రెడ్డి,పోలీసులు మధు పాల్గొన్నారు.

మడుగులా మారిన కాలేజ్ బైపాస్ రోడ్డు

విశాలాంధ్ర - వెలుగోదు : 'మడుగులా మారిన కాలేజ్ బైపాస్ రోడ్డు' అనే వార్తకు స్పందించిన అధికారులు పంచాయతీ సిబ్బందితో బుధవారం కాలేజీ బైపాస్ రోడ్డులో డ్రైనేజీ కాలువలో పూడిక తీయడం జరిగింది. వెలుగోడు పట్టణంలోని కాలేజీ బైపాస్ రోడ్డులో తెలుగంగ నీళ్ల రైతుల పొలాల సాగునీటి కొరకు డ్రైనేజీ కాలువలో పారుతూ రోడ్డు మీద మడుగులా తయారైందన్నారు. దీంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ దుస్థితిపై విశాలాంధ్రలో మంగళవారం వార్త ప్రచురిత కావడం జరిగింది. దీనిపై స్పందించిన గ్రామపంచాయతీ అధికారి సుంకన్న పంచాయతీ సిబ్బందితో బుధవారము డ్రైనేజీ కాలువలో పూడిక తీయడం జరిగింది. డ్రైనేజీ కాల్వ కన్నా సిమెంట్ రోడ్డు లెవెల్ తగ్గడంతో నీరు పొంగిపార్లి నీటిపారడం జరుగుతుందని అన్నారు. సిమెంట్ రోడ్డు లెవెల్ పెంచినప్పుడే దీనికి శాశ్వత పరిష్కారం లభించవచ్చని పలువురు తెలిపారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

విశాలాంధ్ర-నందికొట్కూరు : పాఠశాల దశ నుంచి విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని చైతన్య పాఠశాల ఏజీఎం సురేష్ అన్నారు. బుధవారం పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య పాఠ శాలలో చదువుతున్న 16 మంది విద్యార్థులు నాసా ప్రవేశానికి ఎంపిక య్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దీప ఆధ్వర్యంలో విద్యా ర్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. చైతన్య పాఠశాలల ఏజీఎం ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడుతూ విద్యార్థులు అంతరిక్ష పరిశోధనా రంగంలో విజ్ఞాన అభివృద్ధి సాధించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. ఆర్ఐ కోటయ్య చౌదరి, కోఆర్డినేటర్ రమణయ్య, డీన్ ఉమామహేశ్వరరావు, ఏవో గోపాల్ రెడ్డి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ..

విశాలాంధ్ర - చాగలమర్రి: పట్టణంలోని కోటగడ్డ వీధిలో వెలసిన అత్యంత మహిమానిత్వమైన సత్యమ్మ ఆలయంలో శ్రీ సత్యమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు శ్రీనివాస శర్మ బృంధం ఆధ్వర్యంలో యంత్ర ప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠలు వేదమంత్రోచ్ఛారణల మధ్య అత్యంత వైభవంగా చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

అధ్వాన్నంగా ఉన్న పాఠశాల దారి

విశాలాంధ్ర - రుద్రవరం: మండలంలోని పెద్ద కంబలూరు ఉన్నత పాఠశాలకు వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. పాఠశాలకు బడి పిల్లలు బడికి వెళ్లాలంటే ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని బడికి వెళుతున్నారని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని ఉన్నత పాఠశాలలో వందలాది మంది ఆరవ తరగతి నుండి పదో తరగతి వరకు చదువుకుంటు న్నారు. పాఠశాలకు వెళ్లేందుకు ఉన్న రహదారి చుట్టూ పంట పొలాలు ఉన్నాయి. రహదారి వెంట పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు పెరిగి రాస్తాకు అడ్డంగా దర్శనమిస్తున్నాయన్నారు. చినుకు పడితే చాలు రస్తంతా బురదమయమై ఉంటుందన్నారు. బడి పిల్లలు ఈ రాస్తా వెంబడి బడికి వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. అధికారులు స్పందించి రస్తా వెంట ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, గుంతలు గుంతలుగా ఉన్న వాటిని పూడ్చి వేసి విద్యార్థులు బడికి సులభంగా వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రభుత్వ భూమి 340.87 ఎకరాలు

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: భూ రీ సర్వే నిర్వహించిన మండలంలోని రూపనగుడి గ్రామంలో ప్రభుత్వ భూమి విస్తీర్ణం 340.87 ఎకరంలు, దేవాలయాల భూముల విస్తీర్ణం 63.36 ఎకరంలు ఉన్నట్లు గుర్తిం చడం జరిగిందని తహశీల్దార్ శ్రీనివాసులు అన్నారు. బుధవారం రూపనగుడి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. 237 మంది రైతులకు సంబంధించి 1860.33 ఎకరంలో రీ సర్వే చేయడం జరిగిందన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 31, అక్టోబరు 2024

హమాలీలకు భద్రత చట్టాన్ని ఏర్పాటు చేయాలి..

విశాలాంధ్ర,ఎమ్మిగనూరు : రాష్ట్ర వ్యాప్తంగా అసంఘటిత రంగంలో పని చేస్తున్న హమాలీలకు భద్రత చట్టాన్ని ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్, తిమ్మ గురుడు తెలిపారు. అనంతరం ఎమ్మిగనూరులో ఉన్న డిగార్డ్ గేట్ హమాలి అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులను చిన్నచూపు చూస్తోందని, ఆ కార్మికులు బలమైన పనులు చేయడం ద్వారా తమ ప్రాణాలను పణంగా పెడుతున్నా రని, వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పిం చాలని పని చేస్తున్న సందర్భంలో చేతులు, కాళ్లు విరుగుతున్నాయని, తక్షణమే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గౌరవాధ్యక్షుడిగా బిబజారి, అధ్యక్షుడు కేతిమ్మగురుడు కార్యదర్శి రంగస్వామి సహాయ కార్యదర్శి సుగుణమ్మ ఉపాధ్యక్షులు లక్ష్మి సహాయ కార్యదర్శి పెద్ద వెంకటేష్ సహాయ కార్యదర్శి చిన్న వెంకటేష్ ఉపాధ్యక్షులు నరసమ్మ కోశాధికారరి కార్యవర్గ సభ్యులు మలకన్న గౌడు, బ్రహ్మయ్య, మణెమ్మ ఈశ్వరమ్మ, రంగమ్మను ఎన్నుకున్నారు.

రోడ్ల విస్తరణ చేపట్టాలి : సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: పత్తికొండలో రోడ్ల విస్తరణ చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ ప్రతినిధి బృందం ఆర్డీవో భరత్ నాయక్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా పెరుగుదల కారణంగా పత్తికొండకు వచ్చే వాహనాల సంఖ్య పెరిగిపోయిందని, ప్రధాన రహదారులు ఇరుకుగా ఉండడం వలన ట్రాఫిక్ సమస్య తీవ్రమై పాదచారులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇటీవల పత్తికొండను రెవెన్యూ సబ్ డివిజన్ చేయడం వల్ల ఆలూరు, పత్తికొండ నియోజకవర్గం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ప్రధాన కూడళ్లలో సులబ్ కాంప్లెక్స్ లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారులు స్పందించి రోడ్ల విస్తరణ పనులను చేపట్టి, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రధాన కూడళ్లలో సులబ్ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, పెద్ద ఈరన్న, నాయకులు వై.ఎన్. వెంకట రాముడు, జొహరా పురం కాశి, నరసింహులు, ధ్రువ మూర్తి పాల్గొన్నారు.

ప్రజల జీవితాల్లో ఆనంద కాంతులు నిండాలి..

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : ప్రజలందరి జీవితాల్లో ఆనందకాంతులు నిండాలని రాష్ట్ర మంత్రి టి. జి. భరత్ జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీక దీపావళి పండుగ అన్నారు. రాష్ట్రం, జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దీపావళి పండుగ సందర్భంగా ప్రజల జీవితాల్లో చీకట్లు తొలగి, వెలుగులు నిండాలన్నారు. పెద్దల సమక్షంలో పిల్లలు బాణాసంచా కాల్చే విధంగా చూసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు

దొంగల పట్ల జాగ్రత్తగా ఉండాలి

విశాలాంధ్ర, ఎమ్మిగనూరు టౌన్ : స్థానిక షరాఫ్ బజార్‌లో బంగారు వ్యాపారులతో డీఎస్పీ ఉపేంద్ర బాబు సమావేశం నిర్వహించారు. షాపు యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, తెలిసిన వాళ్ళనే పని సిబ్బందిగా పెట్టుకోవాలన్నారు. బయటి నుంచి వచ్చిన వ్యక్తులపై నిఘా ఉంచాలని, ఎవరైనా ఏదైనా వస్తువు అమ్మడానికి వచ్చినపుడు అతనిపై అనుమానం వస్తే తమకు తెలపాలని, దొంగ బంగారం కొనిన లేక అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాత్రివేళ దొంగతనాలు జరగకుండా సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, పోలీసు సిబ్బంది కూడా గట్టి పహారా చేపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ సుదర్శన్ రెడ్డి, ఎస్ఐ నాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్అండ్‌బి రోడ్లకు మరమ్మతులకు రూ..11.16 కోట్లు మంజూరు

విశాలాంధ్ర బ్యూరో–కర్నూలు : జిల్లాలో 412 కిలోమీటర్ల ఆర్ అండ్‌బి రోడ్లపై గుంతలు పూడ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.11.16 కోట్లు మంజూరు చేసిందని, ఈ పనులు రెండు,మూడు రోజుల్లోపు మొదలు కావాలని కలెక్టర్ పి.రంజిత్ బాష ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణంపై సంబంధిత శాఖ ఇంజనీర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబరు చివరి నాటికి మరమ్మతు పనులను పూర్తి చేసి గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దాలన్నారు. రోడ్లపై గుంతలు ఉండడం వల్ల కొన్ని చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ అంశానికి అధిక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన రోడ్లపై గుంతలు పూడ్చే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.. ప్రధానంగా కోడుమూరు నుండి ఎమ్మిగనూరు వరకు ఉన్న రహదారిని టాప్ ప్రయారిటీగా తీసుకోవాలన్నారు. 15 రోజుల తర్వాత రోడ్ల నిర్మాణానికి సంబంధించి పనుల వారీగా పురోగతిపై సమీక్షిస్తామని, అప్పటికి కచ్చితంగా పురోగతి చూపించా లన్నారు. వర్షాల వల్ల 260.57 కి.మీ పొడవున దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తుల కోసం మరో రూ.5.22 కోట్లతో ప్రతిపా దనలు పంపామని, నిధులు త్వరలో మంజూరు అవుతా యని, ఈ రోడ్లను కూడా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల కేంద్రాల నుండి గ్రామాలకు వెళ్లే 14 రోడ్ల నిర్మాణానికి సంబం ధించి ఎన్ఆర్ఈజీఎస్ క్రింద ప్రతిపాదనలు పంపాలని ఆర్అండ్‌బీ ఎస్ఈని ఆదేశించారు. సమావేశంలో ఆర్అండ్‌బీ ఎస్ఈ మహేశ్వరరెడ్డి, ఈఈ సురేష్‌బాబు, డిఈలు పాల్గొన్నారు.

పొదుపు రుణాలు కావాలంటే ముడుపులు చెల్లించాల్సిందేనా..?

విశాలాంధ్ర -కర్నూలు : పొదుపు రుణాలు కావాలంటే, ఐక్య సంఘ లీడర్లకు ఆర్‌పీ, సీఓకు ముడుపులు సర్వసాధారణం అయ్యాయని వీటిని అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు డిమండ్ చేశారు. బుధవారం ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ల్ల.గిడ్డెమ్మ, పి.శ్రావణిరెడ్డి నగర కార్య దర్శి వి.భారతి కలసి మెప్మా ఏవో ఆసిఫ్‌ను వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన కోసం పదిమంది మహిళలను ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి ఆర్థికంగా ఎదుగుటకు స్వయం ఉపాధి పొందేందుకు రుణాలు మంజూరు చేస్తారు కొన్ని గ్రూపులపైన ఐక్య సంఘాల లీడర్లుగా ఆర్పీలుగా కొందరిని నియామకం చేస్తారు. వీరి విధానాలు సంఘాలు సక్రమంగా రుణాలు కడుతున్నాయా లేదా చూసి వారికి రుణాలు మంజూరు చేసే బాధ్యత తీసుకుంటారు .పొదుపు సంఘాల లీడర్లు కేవలం సంఘ సభ్యులతో డబ్బులు వసూలు చేసి బ్యాం కుల్లో జమచేసే బాధ్యత మాత్రమే. వీరికి రుణాలు మంజూరు చేయించే బాధ్యత వీరిపైన ఉన్న ఆర్పీలు, సీసీలు బాధ్యత తీసుకుంటారు. ఇదే అదనుగా భావించిన ఆర్పీలపై అధికారులు పొదుపు సంఘాల లీడర్లపైన ఒత్తిడితెచ్చి మీకు లోన్లు కావాలంటే కొంత సొమ్మును పై అధికారులకు చెల్లించాలని వారితో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. బ్యాంకర్లు.. పొదుపు సంఘాల లీడర్లకే రుణాలు స్వయంగా తీసుకునే అవకాశాలు కల్పించాలని, ఒకవేళ వారి ద్వారానే రుణాలు మంజూరు చేసిన ఎడల డబ్బులు వసూలు చేయకుండా జాగ్రత్తలు వహించాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఆసుపత్రిలో వైద్యులు లేక గర్భిణి నరకయాతన

విశాలాంధ్ర, హొళగుంద : హొళగుంద మండల ప్రాథమిక కేంద్రంలో వైద్యులు అందుబాటులో లేక బుధవారం గర్భిణీ మహిళ ఎరుకల చిన్నమ్మ నరకయాతన అనుభవించింది. ఎరుకల లక్ష్మి, ఎరుకల వీరన్నల నాలుగో సంతానం వై.చిన్నమ్మను హెబ్బటంకు చెందిన వై.మంజునాథ భార్యాభర్తలు. మొదటి కాన్పు కావడంతో పుట్టింటికి చిన్నమ్మను తల్లి లక్ష్మి హొలాగుందకు పిలుచుకువచ్చింది. పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో కుమార్తెను ఆసుపత్రికి ఆటోలో ఉదయం 6.30కు తీసుకువచ్చింది వైద్యాధికారులు ఎవరు అందుబాటులో లేకపోవడంతో గర్భిణీ మహిళ తీవ్ర ఇబ్బంది పడ్డారు. గర్భిణి వైద్యచికిత్స కోసం వస్తే ఎవరు పట్టించుకోవడం లేదంటూ తమను చిన్నచూపు చూస్తూ సిబ్బంది బయటకు వెళ్లాలని తరిమివేశారని మహిళా బంధువు వై.నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. నాగరాజు మాట్లాడుతూ కేబెళగల్లో సమీప బంధువు గర్భిణీ మహిళ చికిత్స అందక చిన్న పాపతో సహా మరణించిందని ఇప్పుడు కూడా ఇలా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తా రని అధికారులపై ఆగ్రహించారు. 108 అంబులెన్స్ అందుబాటులో లేక గర్భిణి అల్లాడిపోయింది. ఆశ జయలక్ష్మితో మహిళా బంధువులు వాదనకు దిగడంతో ఆశా వర్కర్ బోరున విలపిస్తూ తన మామ దినకర్మ ఉన్న కూడా విధులకు హాజరైన మాటలు తప్పడం లేదని అన్నారు. గర్భిణ పరిస్థితి విషమంగా మారడంతో హుటాహుటిన అద్దెకు ప్రైవేట్ కారు మాట్లాడుకొని ఆశావర్కర్‌తో ఆదోని ఆసుపత్రికి తరలించారు. వైద్యాధికారి డాక్టర్ బిందు మాధవిని వివరణ కోరగా ఎల్లార్తిలో తనిఖీ పని చేస్తున్నందున ఆస్పత్రికి రావడానికి ఆలస్యమైందని తెలిపారు.

వైసీపీ చైర్‌పర్సనా.. లేకా.. కూటమి చైర్‌పర్సనా..?

రాజీనామా చేయండి.. వైకాపా కౌన్సిలర్లు - సమావేశాన్ని వాయిదా వేసిన చైర్‌పర్సన్

కౌన్సిల్ నుండి వాకౌట్ చేస్తున్న వైకాపా కౌన్సిలర్లు

విశాలాంధ్ర– ఆదోని : మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశాన్ని వైసీపీ కౌన్సిలర్లు బహిష్కరించి సభ నుండి వాకౌట్ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ శాంత అధ్యక్షతన సాధారణ సమావేశంలో 19 అంశాలు, టేబుల్ అజెండాలో 3 అంశాలను పొందుపరచగా అజెండాను చదవకముందే కౌన్సిల్ నుండి వైకాపా కౌన్సిలర్లు వాకౌట్ చేయడంతో సమావేశం వాయిదా పడింది. ఆదోని మున్సిపల్ వార్డుల్లో మురుగుదొడ్ల నిర్మాణాల్లో అవినీతిపై విచారణ చేపట్టాలని 38వ వార్డు కౌన్సిలర్ లలితమ్మ, 13వ వార్డు కౌన్సిలర్ పద్మావతి, 2వ వార్డు కౌన్సిలర్ సురేష్ సమావేశ భవనంలో ప్లకార్డులతో నేలపై కూర్చొని నిరసన తెలియజేశారు. మరుగుదొడ్లలో అవినీతి ఏ ప్రభుత్వ హయాంలో జరిగిందో తెలుసుకొని మాట్లాడాలని, వైకాపా గుర్తుతో గెలిచి వైకాపాపై నిందలు వేయడం మానుకోవాలని, పట్టణంలోని వార్డుల్లో విచారణ చేయించి అవినీతిని బయటపెట్టండని కౌన్సిలర్ ఫయాజ్‌అహ్మద్ అన్నారు. మరుగుదొడ్లపై విచారణ జరిగిందని, అవగాహన లేకుండా మాట్లాడడం సబబు కాదని, సభలో గౌరవంగా నడుచుకోవాలని వైస్‌చైర్మన్ నరసింహులు కోరారు. వైస్‌చైర్మన్‌ల కోసం గత 36 నెలల పాటు సపరేటుగా టేబుల్ చైర్లు ఏర్పాటు చేసి గత నెల కౌన్సిల్ నుండి కౌన్సిలర్ సరిగ్గా కుర్చీలు ఏర్పాటు చేయడం ఏమిటని వైస్‌చైర్మన్‌లు అవమాన పరచడమేనని వైస్ చైర్మన్‌లు నరసింహులు, మహ్మద్‌గౌస్ మున్సిపల్ కమిషనర్, చైర్‌పర్సన్‌ను ప్రశ్నించారు. మీరు వైకాపా చైర్‌పర్సనా లేకా కూటమి చైర్‌పర్సనా అంటూ చైర్‌పర్సన్‌ను వైస్‌చైర్మన్ నరసింహులు ప్రశ్నించారు. అధికారులు మున్సిపల్ యాక్ట్ ప్రకారం నడుచుకోవాలని, మెజార్టీ సభ్యులు ఆమోదించిన అంశాన్ని చైర్‌పర్సన్ పెండింగ్ ఎలా పెడతారని వైస్‌చైర్మన్ కౌన్సిల్‌ను ప్రశ్నించారు. వైకాపా మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లందరూ ఎన్నుకుంటే మీరు చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన మీరు నేడు ఏ పార్టీలో వున్నారో చెప్పాలని, చైర్‌పర్సన్‌గా మిమ్మల్ని ఎన్నుకున్న సభ్యులను అవమానపరిచేలా మాట్లాడడం సబబు కాదని చైర్‌పర్సన్ పదవీకి రాజీనామా చేయాలని వైస్‌చైర్మన్ నరసింహులు డిమాండ్ చేశారు. దీంతో చైర్‌పర్సన్ వర్సెస్ వైకాపా కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడంతో, మెజార్టీ సభ్యులు లేకుండా సభను మీరు ఎలా నడుపుతారో చెబుతూనే వైకాపా కౌన్సిలర్లందరూ కౌన్సిల్ సమావేశం నుండి వాకౌట్ చేశారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015, బ్రాంచ్ కార్యాలయం: 51/12-12-ఇ3, 2వ అంతస్తు, తిలక్‌నగర్, రెవిన్యూ కాలనీ, వార్డ్ నం.51, విద్యుత్ భవన్ ఎదుట, ఆంధ్రాబ్యాంక్ పైన, కర్నూలు-518002 CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

అనుబంధం-4-ఎ [(నిబంధనల 8(6) చూడుము)] ఇ-వేలం మరియు విక్రయం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం-4-ఎ), (నిబంధన 8(6))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం") కింద 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై - 600 015 వద్ద కార్పొరేట్ కార్యాలయం మరియు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం. 54-20-10/1ఏ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్‌బీఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008 నందు బ్రాంచ్ కార్యాలయం కలిగియున్న హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్)కి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. బకాయిలను రాబట్టుకునేందుకు హెచ్‌హెచ్‌ఎఫ్ అధీకృత అధికారి ("ఏఓ") "ఎక్కడ ఉన్నది ఉన్నట్లు & ఏమంటే అది ప్రాతిపదిక"పై విక్రయించే హక్కుతో చట్టంలోని 13(12) కింద జారీ చేసిన నోటీసు ప్రకారం స్వాధీనం చేసుకున్న ఈ కింద పేర్కొన్న రుణ ఖాతాల్లో హామీగా పెట్టబడిన ఆస్తి/లను విక్రయించెదరు. దిగువ సంతకందారు వెబ్‌సైట్: www.bankeauctions.comలో ఏర్పాటు చేసిన ఇ-వేలం వేదిక ద్వారా విక్రయాన్ని నిర్వహించెదరు.

వ.సం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	మొత్తం బకాయి	స్వాధీనత తేదీ	రిజర్వు ధర	ఆస్తి తనిఖీ చేసే తేదీ
1.	1. కొండమీది లోకేష్‌బాబు, తండ్రి కె.లక్ష్మీనారాయణ (రుణగ్రహీత) 2. శ్రీ కె.లక్ష్మీనారాయణ (మరణించినారు) తండ్రి కె.కృష్ణమూర్తి (సహ-రుణగ్రహీత) 3. శ్రీమతి కె.లక్ష్మి భర్త కొండమీది లోకేష్‌బాబు (సహ-రుణగ్రహీత 2) ఐదరూ నివసించునది: ఆర్/ఓ, హెచ్.నం.9-100, కొత్తపేట, డోన్ గ్రామం మరియు మండలం, కర్నూలు జిల్లా, లోన్ నం.AP/KNL/NNDL/A000000031	11/10/2021 రూ.34,02,606	మొత్తం బకాయి 14-10-2024 నాటికి రూ.51,73,518	24-10-2024 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.53,00,000/- ఇఎండి మొత్తం: రూ.5,30,000	22-నవంబరు-2024 ఉ.11.00 నుండి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 03 డిసెంబరు-2024 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 04 డిసెంబరు, 2024 ఉ.11.00 నుండి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా, డోన్ సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా పరిధి, డోన్ మున్సిపాలిటీ పరిధిలో సర్వే నం.243లో ఉన్న కొత్తపేట, వార్డు నం.9లో హెచ్.నం.9/100, 96 చదరపు గజాలు (864 చదరపు అడుగులు) మొత్తంగా. హద్దులు : కొట్రికె వెంకటశెట్టి కాంపౌండ్ గోడ, పడమర : మాకం జానకమ్మ స్థలం, ఉత్తరం : కొట్రికె వెంకట శెట్టి కాంపౌండ్ గోడ, దక్షిణం : రోడ్డు.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టీజీఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డీఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPKNLNNDLA31 ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					
2.	1. షేక్ బాబు, తండ్రి షేక్ రసూల్ (రుణగ్రహీత), 2. షేక్ షైన్, భర్త షేక్ బాబు (సహ-రుణగ్రహీత) ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ, హెచ్.నం.1-1ఏ, వెంకటనాయునిపల్లి (వి), డోన్ (ఎం), కర్నూలు జిల్లా మరియు ప్లాట్ నం:13, మధ్యభాగం, సర్వే నం:294/బి2బి, వెంకటనాయునిపల్లి (వి), డోన్ (ఎం), కర్నూలు జిల్లా నందు కూడా. లోన్ నం.AP/KUR/KURL/A000000011	26/08/2022 రూ.17,93,708	మొత్తం బకాయి 19-09-2024 నాటికి రూ.18,71,598	24-10-2024 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.28,93,923/- ఇఎండి మొత్తం: రూ.2,89,392	22-నవంబరు-2024 ఉ.11.00 నుండి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 03 డిసెంబరు-2024 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 04 డిసెంబరు, 2024 ఉ.11.00 నుండి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: కర్నూలు జిల్లా, డోన్ మున్సిపల్ కార్పొరేషన్‌లో డోన్ (ఎం), వెంకటనాయుని పల్లి (వి)లో ఉన్న సర్వే నం:294/బి2బిలో 71.77 చదరపు గజాలకు సమానంగా (కొలతలు తూర్పు నుంచి పడమర: 17 అ॥లు, ఉత్తరం నుంచి దక్షిణం: 38 అ॥లు) ప్లాట్ నం.13 యొక్క భాగం (మధ్య భాగం)లో నిర్మించిన ఇల్లు మొత్తంగా. హద్దులు: ఉత్తరం: ప్లాట్ నం:12, దక్షిణం: రోడ్డు, తూర్పు: ఇదే ప్లాట్ నం.లో షేక్ బీబీకి చెందిన మిగిలిన భాగం, పడమర: ఇదే ప్లాట్ నం.పై మిగిలిన భాగం సొంత స్థలం.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టీజీఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డీఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPKURKURLA011 ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					
3.	1. శ్రీ లచ్చిగారి భరత్‌కుమార్, తండ్రి శ్రీ ఎల్. వెంకటరాజులు (రుణగ్రహీత), 2. శ్రీమతి మాదిగ మహేశ్వరి భర్త ఎల్.భరత్ కుమార్ (సహ-రుణగ్రహీత) అందరూ నివసించునది: ఆర్/ఓ, హెచ్.నం: 1-126, వార్డ్ నం.1, మాదిగ కాలనీ, ఉయ్యాలవాడ (వి), ఓర్వకల్లు (ఎం), కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్-518002. లోన్ నం.AP/KUR/KURL/A000000806	16/05/2024 రూ.7,05,443	మొత్తం బకాయి 14-10-2024 నాటికి రూ.7,93,727	05-08-2024 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.13,69,580/- ఇఎండి మొత్తం: రూ.1,36,958/-	22-నవంబరు-2024 ఉ.11.00 నుండి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 03 డిసెంబరు-2024 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 04 డిసెంబరు, 2024 ఉ.11.00 నుండి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: కర్నూలు జిల్లా, ఎస్.ఆర్.ఓ. ఓర్వకల్, ఆర్.ఓ. కర్నూలు, ఓర్వకల్ మండలం, ఉయ్యాలవాడ గ్రామం, వార్డ్ నం:1, సబ్ డివిజన్ 474-1 పైకి, సర్వే నం:474లో 40.47 చదరపు గజాల కొలత, కొత్తగా నిర్మించిన హౌస్ నం.1-126 యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: రాస్తా, పడమర: కె.మద్దయ్య ఇల్లు, ఉత్తరం: బాజారమ్మ ఇల్లు, దక్షిణం: రాస్తా.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టీజీఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డీఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPKURKURLA806 ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					
4.	1.శ్రీమతి చందమాల సరస్వతి, భర్త పి. విజయ్‌కుమార్ (రుణగ్రహీత), 2. శ్రీమతి పి.సుశీలమ్మ (సహ-రుణగ్రహీత), 3. పి.విజయ్‌కుమార్ (సహ-రుణగ్రహీత 2) ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ. హెచ్.నం: 12-622, సాయిబాబా పేట, వార్డ్ నం:12, పాత హౌస్ నం: 15-124ఎ, నందికొట్కూరు (వి) మరియు మున్సిపాలిటీ, కర్నూలు జిల్లా. లోన్ నం:AP/KUR/KURL/A000000312 , AP/KUR/KURL/A000000576	27/09/2023 రూ.7,05,443	మొత్తం బకాయి 14-10-2024 నాటికి రూ.10,99,437	09-02-2024 బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000	రూ.18,32,640/- ఇఎండి మొత్తం: రూ.1,36,958/-	22-నవంబరు-2024 ఉ.11.00 నుండి 14.00 గం. ఇఎండి చివరి తేదీ: 03 డిసెంబరు-2024 సా.5 గం.వరకు ఇ-వేలం తేదీ/సమయం: 04 డిసెంబరు, 2024 ఉ.11.00 నుండి 13.00 గం.
	స్థిర ఆస్తి/హామీగా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు: కర్నూలు జిల్లా, నందికొట్కూరు సబ్-డివిజన్, నందికొట్కూరు (వి) మరియు మున్సిపాలిటీ, సర్వే నం: 387బి, రెవిన్యూ వార్డ్ నం:12, సాయిబాబా పేట, హౌస్ నం: 12-622, పాత హౌస్ నం:15-124ఎ, ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా 1965.2 చదరపు అ॥లు, ప్లాట్ నెం: హౌస్ నం: 12-622, సర్వే నం: 387బి. విస్తీర్ణం: 218.36 చదరపు గజాలు. హద్దులు ఈ కింది విధంగా: ఉత్తరం: రాస్తా, దక్షిణం: ఎస్.అబ్దుల్ సలాం ఇల్లు, తూర్పు: బక్షుబీ ఇల్లు, పడమర: డి.జె. భూమిల స్థలం.					
	చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులు హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లుబాటయ్యేలా డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఆర్‌టీజీఎస్/నెఫ్ట్ ద్వారా చేయాలి. ఎకౌంట్ వివరాలు ఈ కింది విధంగా: ఎ) ఎకౌంట్ పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డీఎఫ్‌సి, సి) ఎకౌంట్ నెం:- HHFLTDAPKURKURLA312 ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0004989.					

[illegible] https://www.bankeauctions.com [illegible] M/S C1 India Private Limited [illegible] Support@bankeauctions.com [illegible] andhra@c1india.com [illegible] https://www.bankeauctions.com [illegible] (https://www.bankeauctions.com) [illegible] హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆర్/ఓ, డోర్ నం. 15-12-12, ఇ3, 2వ అంతస్తు, తిలక్ నగర్, రెవిన్యూ కాలనీ, కర్నూలు టౌన్ & జిల్లా, ఆంధ్రప్రదేశ్-518003 [illegible] 03-డిసెంబరు-2024 సాయంత్రం 05.00 గంటల వరకు [illegible]

ప్రదేశం: కర్నూలు, తేదీ: 29-10-2024 సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర, ఎమ్మిగనూరు .. విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించి, యజమాన్యం నిర్ణయించిన పిసి రేటు ప్రకారం ఎస్క్రో అకౌంట్ ద్వారా వేతనాలు ఇవ్వాలని ఏపీ విద్యుత్ మీటర్ రీడర్స్ (ఏఐటీయూసీ) యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు వీరేష్ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో మీటర్ రీడర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులు నరసింహారెడ్డి, వీరేష్, ఏఐటీ యూసీ తాలూకా కార్యదర్శి తిమ్మా గురుడు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో విద్యుత్ మీటర్ రీడర్స్ శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా కాంట్రా క్టులు శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. తెలుగుదేశం కూటమి పరిపాలనలో విద్యుత్ మీటర్ రీడర్స్ కార్మికులను కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించి,ఎస్క్రో అకౌంట్ ఓపెన్ చేసి దాని ద్వారా వేతనాలు ఇవ్వాలని కోరారు. అర్బన్‌లో ఒక ఇంటికి రీడింగ్ తీస్తే కార్మికులకు 3.60 పైసల్, రూరల్ ఇంటికి 3.72 పైసలు ఇవ్వాలని కోరారు. విద్యుత్ లీడర్స్‌కు ఈఎస్, ఐపీఎఫ్ సౌకర్యం కల్పించాలని, తక్షణమే విద్యుత్ మీటర్ రీడర్స్ పీసీ రేటు ప్రకారం వేతనాలు ఇవ్వాలని లేనిపక్షంలో ఒదోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వీరేష్, వీర శేఖర్,రంగన్న గౌడ్,కిరణ్, బీమా, ఇనాయతుల్లా, ఖాసీం, బజారి, మురళి, అబ్దుల్లా,సంతోష్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర, కోడుమూరు : ఇంటి చుట్టుపక్కల నీటి నిల్వ ఉండకుండా పరిసరాల పరిశుభ్రత పాటించి, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కర్నూలు జిల్లా మలేరియా అధికారి నూకరాజు అన్నారు. బుధవారం వర్కూరు సచివాలయంలో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను జిల్లా ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి తగిన సలహాలు సూచనలు చేశారు. కోడుమూరు, వర్కూరు గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,పంచాయతీ కార్యదర్శిలను కలుసుకొని గ్రామంలో ప్రతి శుక్రవారం జరిగే ఫ్రైడే-డ్రై డే కార్యక్రమాలు, పారిశుధ్యం గురించి చర్చించారు. ప్రతి గ్రామ పంచాయతీలో క్రమం తప్పకుండా యాంటీ లార్వెల్ మెజర్స్, ఫాగింగ్, క్లోరినేషన్ చేసిన మంచినీటి సరఫరా చేయాలన్నారు.

మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

విశాలాంధ్ర (కౌతాళం రూరల్) : "యువ గళం" పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం వెంటనే అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ తాలూకా నాయకులు గురు బసవరాజు, మంజునాథ,మండల అధ్యక్షులు సాయి వర్మ డిమాండ్ చేశారు. బుధవారం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ మల్లికార్జున స్వామికి అందజేశారు. ఈ సందర్భంగా గురు బసవరాజు మాట్లాడుతూ మండలంలో మోడల్ స్కూల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో 36 గ్రామాలు ఉండగా విద్యాపరంగా చాలా వెనుకబడిన ప్రాంతమని అయినా బీసీ హాస్టల్‌లో ఎస్సీ హాస్టల్‌ను ఏర్పాటు చేయకపోవడం బాధాకరం అన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శివశంకర్, కార్యదర్శి నాగరత్న, మహేష్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

విశాలాంధ్ర, కర్నూల్ ఎడ్యుకేషన్/ నందికొట్కూరు : పాఠశాల దశ నుంచి విద్యార్థులు కష్టపడి చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చైతన్య పాఠశాల ఏజీఎం. సురేష్ బుధవారం అన్నారు. కర్నూలు నగరంలోని శ్రీ రామ్‌నగర్ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న 24 మంది విద్యార్థులు నాసా ప్రవేశానికి ఎంపిక అయ్యారు. వారిని అభినందించారు. భవిష్యత్తులో మంచి స్థానాల్లో నిలిచేందుకు ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు టీషర్టు, నల్లబ్యాడ్జీలు అందజేసి వారిని అభినందించారు. అలాగే నందికొట్కూరు పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న 16 మంది విద్యార్థులు నాసా ప్రవేశానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దీప ఆధ్వర్యంలో విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు.

వలసలపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కల్లూరు : వలసలపై అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో జీఎస్ఎస్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఏపీఓ మదేశ్వరమ్మ ఎంపీడీవో జీఎస్ఎస్ రెడ్డి ఉపాధి హామీ పథకం సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు తమ టార్గెట్స్‌ను పూర్తి చేయాలన్నారు. 100 రోజుల్లో కంప్లీషన్ సోక్ ఫిట్స్ ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు పని కల్పించాలన్నారు.

అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలో ప్రజలకు అత్యవసరమయ్యే పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని నగర పాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం పందిపాడు, గుత్తి పెట్రోల్ బంక్ సమీపంలోని బి.ఆర్. రెడ్డి నగర్, వివియస్ ఫంక్షన్ హాల్ రోడ్, సాయినాథ్ నగర్ తదితర ప్రాంతాల్లో కమిషనర్ విస్తృతంగా పర్యటించి, స్థానిక సమస్యలపై ఆయా కాలనీవాసుల ప్రజలతో చర్చించారు. అలాగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాల్లో ఫిర్యాదులు వచ్చిన ప్రదేశాలను పరిశీలించారు. పలు కాలనీల్లో తక్షణమే మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఈఈ నరేష్, ఏఈ భాను ప్రకాష్ పాల్గొన్నారు.

జాతీయ ఐక్యతకు చిహ్నం పటేల్

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ .. జాతీయ ఐక్యతకు చిహ్నం సర్దార్ వల్లభాయ్ పటేల్ అని డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ పి. ఎస్. షా వలి ఖాన్ అన్నారు. బుధవారం నగరంలోని ఉర్దూ యూనివర్శిటీలో ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో దేశ మొదటి హోమ్ శాఖ మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యతా దివాస్‌ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, సిబ్బంది చేత జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జాతీయ ఐక్యతా ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. మన దేశం ఐక్యత, సమగ్రత భద్రతను పరిరక్షించడానికి రాష్ట్రీయ ఏక్తా దివస్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.

రైతులకు భరోసా గోద్రెజ్ రాషిన్‌బాన్

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : మొక్కల నిర్మాణం, పూత సమయంలో గోద్రెజ్ రాషిన్‌బాన్ రైతులకు భరోసా ఇస్తోందని జీఏవిఎల్, క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ -సీఈఓ ఎన్. కె.రాజవేలు పేర్కొన్నారు. పురుగు మందుల అశాస్త్రీయ కలయికలు పంటలను, పర్యావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయని వివరించారు. మిరప మొక్కలు పూత దశకు చేరుకున్నప్పుడు వినియోగానికి గోద్రెజ్ రాషిన్‌బాన్‌ను ప్రత్యేకంగా సిఫార్సు చేయబడిందని పేర్కొన్నారు. ఇప్పటికే ఉన్న గ్రాసియా హనాబీ ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోతో పాటు, రాషిన్‌బాన్ ను కూడా జోడించడం ద్వారా మిరప పంట మొత్తం వాల్యూ చైన్‌లో రక్షణ అందించ గలుగుతున్నాము" అని అన్నారు. శాస్త్రీయ విధానాన్ని అవలంబించడం ద్వారా - గ్రాసియాతో ప్రారంభించి, రాషిన్‌బాన్ తో నాటిన 45-75 రోజుల యొక్క క్లిష్టమైన దశలో మిరప పంట పువ్వులను రక్షించడం ద్వారా మిరప చీడపీడలు లేని మిరప పంటలు మెరుగైన దిగుబడులు, ఉజ్వల భవిష్యత్తు ను రైతులు పొందవచ్చని పేర్కొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, గురువారం 31, అక్టోబరు 2024

దుకాణాలపైకి దూసుకెళ్లిన ఆయిల్ ట్యాంకర్

టెంకాయల విక్రయించే మహిళకు గాయాలు

విశాలాంధ్ర : కోడుమూరు : కోడుమూరు పట్టణంలో పామాయిల్ ట్యాంకర్ వాహనం రోడ్డుపైకి ఎక్కిస్తుండగా అదుపుతప్పి రివర్స్‌లో రోడ్డు పక్కనున్న దుకాణాలపై దూసుకెళ్లడంతో చిల్లర కొట్టు దుకాణాలు ధ్వంసం అవ్వడమే కాకుండా, టెంకాయల అమ్ముతున్న మహిళకు గాయాలయ్యాయి. రోడ్డుపైకి ఎక్కుతూ ముందుకు వెళ్తున్న వాహనంకు బైక్ అడ్డుగా రావడం కారణంగా డ్రైవర్ వేసిన బ్రేక్ పడకపోవడంతో ఆయిల్ ట్యాంకర్ అదుపుతప్పి దుకాణాల పైకి దూసుకెళ్లి ప్రమాదం చోటు చేసుకుంది. ఊహించని పరిణామంతో జరిగిన పెను ప్రమాదంలో దుకాణాల్లో ఉన్న వ్యాపారస్తులు ఎవరికీ ప్రాణహాని జరగలేదు. వివరాల్లోకి వెళితే..బుధవారం ఉదయం ఏడు గంటల సమయంలో కర్నూలు-బళ్లారి రహదారి నుండి పట్టణంలోని స్థానిక మెయిన్ బజార్ పోలీస్ స్టేషన్ సమీపంలో వున్న పామ్ ఆయిల్ దుకాణంలో

అన్లోడ్ చేసేందుకు ఆయిల్ ట్యాంకర్ దుకాణం వద్దకు చేరుకుంది. పామాయిల్ అన్లోడ్ అనంతరం ఆయిల్ ట్యాంకర్ వాహనాన్ని మెయిన్ బజార్ నుంచి నిటారుగా ఉన్న రోడ్డుపైకి ఎక్కించేందుకు వెళ్తుండగా, ట్యాంకర్ కు అడ్డుగా రోడ్డుపై వెళ్తున్న బైకు రావడంతో డ్రైవర్ బ్రేక్ వేశాడు..కానీ ఆ సమయంలో బ్రేక్ డౌన్ అవడంతో అదుపుతప్పిన ఆయిల్ ట్యాంకర్ రివర్స్ లోనే రోడ్డు పక్కనే ఉన్న దుకాణాల పైకి దూసుకెళ్లింది. ట్యాంకర్ దూసుకెళ్లి రావడాన్ని గమనించిన స్థానికులు కేకలు వేయడంతో దుకాణంలోని కొందరు వ్యాపారస్తులు పక్కకు తప్పుకున్నారు. అదే సమయంలో టెంకాయల వ్యాపారి గొల్ల గోపాల్ భార్య గొల్ల మల్లమ్మ అనే మహిళ జరుగుతున్న హఠాత్పరిణామాన్ని తెలుసుకునేలోపే టాంకర్ దుకాణం పైకి రావడంతో చేసేదేమీలేక టాంకర్ తోపాటు కొన్ని అడుగుల మేర ఆమెను ఈడ్చుకు వెళ్ళింది. దీంతో ఆమెకు చేతులు, కాలికి స్వల్ప గాయాలయ్యాయి. అదుపుతప్పి ఆయిల్ ర్యాంకర్ దుకాణాల పైకి దూసుకెళ్లిన ప్రమాదంలో దుకాణాల్లో ఉన్న పూల వ్యాపారి సురేష్, రాజేశ్వరి దంపతులు, తమలపాకుల వ్యాపారి చాంద్ భాషా తోపాటు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లే వారు ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు..భర్త గోపాల్ ఆమెను హుటాహుటిన ఆటోలో ప్రయివేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. కోడుమూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఒకే భవనంలో సచివాలయం, పోలీసు పికెట్..

- ఐదేళ్లు గడిచినా సాగని పనులు
- పునాదులకే పరిమితమైన సచివాలయ భవన నిర్మాణం
- ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు

గొడినూరులో పునాదులకే పరిమితమైన సచివాలయ నిర్మాణం

విశాలాంధ్ర-చాగలమర్రి : మండలంలోని గొడిగనూరు గ్రామంలో సచివాలయం, ఆర్బీకే భవనాలు లేక సచివాలయ ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో సచివాలయం భవన పనులు నేటికి పునాదులకే పరిమితమయ్యాయి. ఆర్బీకే భవనం లేక వ్యవసాయ సిబ్బంది గోపాలమిత్ర భవనంలో విధులు నిర్వహిస్తు న్నారు. సచివాలయ భవనం పూర్తి కాకపోవడంతో ఉద్యోగులు టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ఒకే భవనంలో సచివాలయ ఉద్యోగులు, పోలీసులు విధులు నిర్వహించేందుకు ఇబ్బంది పడుతు న్నారు. ఒకే భవనంలోనే సచివా లయం, పోలీసు పికెట్ కొనసాగుతుండటంతో ఉద్యోగులు అవ స్థలు పడుతున్నారు. సచివాలయ భవనం పునాదులు తీసి పిల్లర్లకే పరిమితం చేశారు. దీంతో గ్రామ పంచాయతీ కార్యాల యంలో ఆయా శాఖల ఉద్యోగులు విధులు నిర్వహిస్తు న్నారు. సచివాల యం, ఆర్బీకే భవన పనులు పూర్తి చేసి సమస్యలను పరిష్కరించాలని ఆయా శాఖల ఉద్యోగులు, ప్రజలు కోరుతున్నారు.

నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర (కౌతాళం). కాటికాపారులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ గ్రామంలోని వాల్మీకి విగ్రహం నుండి ర్యాలీగా మండల పరిషత్ కార్యాలయానికి చేరుకొని వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవోకు అందజేశారు. కాటికాపారుల సంఘం మండల అధ్యక్షులు వీరేశ అధ్యక్షతన ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా రాష్ట్ర నాయకులు ఆనంద్ బాబు మాట్లాడుతూ అందరికీ ఉపయోగపడే వృత్తిని భుజాన వేసుకొని తరాలు గడుస్తున్న నేటికీ ప్రభుత్వం వారిని గుర్తించడం లేదన్నారు. కాటికాపారులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. వారికి పరికరాలను ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. కాటికాపారులను ఆరోగ్య, ప్రమాద బీమా వర్తించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఎంపీడీవో సుబ్బరాజు మాట్లాడుతూ కాటికాపర్ల సమస్యలు ఇంతకుముందే తమ దృష్టికి వచ్చాయని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

ఉమేష్‌కు న్యాయం చేసేవరకు పోరాటం

విశాలాంధ్ర-చిప్పగిరి: గూళ్యం గ్రామానికి చెందిన దళిత వర్గాన్నికి చెందిన ఉమేష్ అనే యువకుడుపై అదే గ్రామానికి చెందిన కొందరు అకారణంగా కట్టెలతో దాడి చేసి తీవ్రంగా గాయపరచడం బాధాకరమని జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ముత్యాల గాదిలింగ అన్నారు. బుధవారం దాడిలో గాయపడి ఆదోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉమేష్ ను ముత్యాల గాదలింగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పరామర్శించారు. ఉమేష్‌తో పాటు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యాన్ని కల్పించారు. ఉమేష్‌ను అకారణంగా కొందరు కట్టెలతో దాడి చేసి గాయపరిచారన్నారు. అతనికి న్యాయం జరిగేవరకు పోరాడుతాం అన్నారు.

పశుగ్రాస సేకరణ కోసం రైతుల ఆరాటం

విశాలాంధ్ర, హొళగుంద: మండలంలో ఎల్ఎల్సి దిగువ కాలువ ఆయకట్టుతో పాటు రైతులు బోరు బావులు, చెరువులు, వంక నీటి ద్వారా వరి పంటను పండిస్తున్నారు. వరి పంట కోతలు ఇప్పుడిప్పుడే ప్రారంభం కావడంతో ఆయకట్టు రైతులు దగ్గర పశువుల యజమానులు వరిగడ్డిని కొనుగోలు చేసి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. ఇక్కడ నుంచి మద్దికేర, చిప్పగిరి, ఆస్పరి, ఆలూరు, పత్తికొండ ప్రాంతాల పశుపోశకులు గడ్డిని తరలిస్తున్నారు.ఎకరా గడ్డి రూ. 1500 పలుకుతోంది. ఈ ఏడు రెండు పంటలకు నీరు అందుబాటులో ఉండటంతో వరిగడ్డికి డిమాండ్ తగ్గుతుందని ఆయకట్టు రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.. వరి కోతలు ప్రారంభమైతే రోడ్డు వెంబడి వరిగడ్డి ట్రాక్టర్లు అడ్డదిడ్డంగా తిరుగుతాయని ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని అందువలన అధికారులు వరిగడ్డి ట్రాక్టర్లను రాత్రి వేళల్లో తరలించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. గతేడాది ఒకే పంటకు నీరు దొరకడం వల్ల వరిగడ్డికి మంచి గిరాకీ పెరిగింది. పశువులకు గ్రాసం కొరత రాకుండా ముందస్తుగా కర్ణాటక ప్రాంతాలకు వెళ్లి వరిగడ్డిని కొనుగోలు చేసి ట్రాక్టర్ ద్వారా తరలించి వామిదొడ్డిలో భద్రపరుచుకున్నామని కొందరు రైతులు పేర్కొన్నారు.

అనుమతి లేకుండా టపాకులు అమ్మితే సహించేది లేదు ..

విశాలాంధ్ర, హొళగుంద: దీపావళి సందర్భంగా వ్యాపారులు ఎవరైనా సరే అనుమతి లేకుండా టపాకులు అమ్మితే సహించేది లేదని తాసిల్దార్ కే.సతీష్ హెచ్చరించారు. హొళగుందలో బుధవారం ఎస్కే కృష్ణమూర్తి అనుమతి పొందిన టపాకుల స్టాల్ స్థలాన్ని తాసిల్దార్ కే సతీష్, డిప్యూటీ తాసిల్దార్ నిజాముద్దీన్ పరిశీలించారు. తాసిల్దార్ మాట్లాడుతూ టపాకుల అనుమతి పొందిన వారు చుట్టూ బేరికేడ్ అగ్ని ప్రమాదం జరగకుండా ఇసుక, నీటిని, మంటలను ఆర్పే గ్యాస్ ఉంచుకోవాలని ఆదేశించారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సన్మానం

విశాలాంధ్ర, కర్నూలు వైద్యశాల: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నూతన సూపరింటెండెంట్‌గా డాక్టర్ కే వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించినందుకు పలువురు వైద్యులు ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది రాజకీయ నాయకులు తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో పలువురు వైద్యులు ఆసుపత్రి సిబ్బంది నా దృష్టికి కొన్ని సమస్యలు తీసుకొచ్చారు వాటిని వీలైనంత పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి కేఎంసీ వైస్ ప్రిన్సిపల్, డా.హరిచరణ్, రేడియాలజీ విభాగాధిపతి, డా.రాధారాణి, జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్, డా. లక్ష్మీబాయి, యురాలజీ హెచ్ ఓ డి, డా.సీతారామయ్య, అనస్తీసియ హెచ్ఓడి పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమమే పార్టీ ధ్యేయం

విశాలాంధ్ర (కౌతాళం) : టీడీపీ పార్టీకి కార్యకర్తలు వెన్నెముక లాంటి వారిని వారి సంక్షేమం కోసం పార్టీ అధ్యక్షుడు ప్రత్యేక చర్యలు తీసుకున్నారని రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం కౌతాళంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథి పాలకుర్తి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసే అత్యధికంగా సభ్యత్వ నమోదు చేపట్టాలని పిలుపునిచ్చారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ప్రమాద బీమా కింద రూ.5 లక్షల రూపాయల బీమా లభిస్తుందన్నారు. కార్యకర్తల పిల్లలకు విద్య వైద్యం సదుపాయాలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చన్న బస్సప్ప, కౌతాళం గ్రామ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్, దమ్ముల దీన్నే సర్పంచ్ రమేష్ గౌడ్, బాపూరం వెంకటరెడ్డి, రుణాల కుంటనహాలు సిద్ధన గౌడ్, ఉరుకుంద కురుగోడు, మైనార్టీ నాయకుడు రెహ్మాన్, ఎస్సీ సెల్ నాయకుడు రాజాబాబు, బీసీ సెల్ నాయకుడు సిద్దు పాల్గొన్నారు.

సైక్లింగ్ పోటీలో జాతీయ స్థాయికి బురాన్ దొడ్డి విద్యార్థిని వీరేశమ్మ ఎన్నిక

విశాలాంధ్ర, సి.బెళగల్ .. కృష్ణజిల్లాలో ఎస్‌జిఎఫ్ అండర్ -17 అంతర జిల్లా సైక్లింగ్ పోటీలను నిర్వహించగా మండలంలోని బురాన్ దొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జి.వీరేశమ్మ ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎన్నికయ్యారు. హెచ్‌ఎం నిర్మలా వసంత కుమారి, పిజికల్ డైరెక్టర్ సత్యకుమార్, ఆ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ డిష్ వెంకటేష్‌లు ఆ విద్యార్థినిని బుధవారం అభినందించారు. విద్యతో పాటు క్రీడల్లో మా విద్యార్థులు ప్రతిభ చాటుతున్నారని , ఈ విషయం హర్షించతగ్గ విషయమని అన్నారు.

ఉపాధిలో కూలీల సంఖ్య పెంచాలి

విశాలాంధ్ర, జిల్లా పరిషత్ కర్నూల్ .. ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు కర్నూలు రూరల్ ఎంపీడీవో రఘునాథ్ సూచించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రఘునాథ్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 800 వరకు మాత్రమే ఉపాధికి ?? హాజరుతున్నారని, ఈ సంఖ్యను 1500లకు పెంచలన్నారు. మండలానికి 36 మినీ గోకులాలు మంజూరు అయ్యాయని తొరలో ఆ పనులను ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో ఏపిఓ మధుబాబు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి తోడ్పడుదాం

విశాలాంధ్ర, నందవరం : పార్టీలకు అతీతంగా మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు తోడ్పాడాలని ఎంపిడిఓ పుల్లయ్య, తహసీల్దార్ శ్రీనివాస్ లు అన్నారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో వైస్ ఎంపిపి నడిపి షేక్ షహేబ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రీ సర్వేలో దొర్లిన తప్పుల సవరణకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పంచాయతీరాజ్ పథకం ద్వారా ఉపాధి నిధులతో 25 పనులకు రూ.2కోట్ల 8లక్షలతో అభివృద్ధి పనులు చేస్తున్నారని, కొత్త కైరవడి, గురజాల, మాచాపురం, గంగవరం గ్రామాల్లో పనులు ప్రారంభమ య్యాయన్నారు. జల్జీవన్ మిషన్ ద్వారా తాగునీటి సమస్యను తీర్చేందుకు 25 పనులకు రూ.12కోట్ల పైప్‌లైన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏ పంటకైనా కచ్చితంగా క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని చెప్పారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా సీజనల్ హాస్టల్‌లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ముగతి విరుపాక్షి రెడ్డి, గురజాల వీరస్వామి, హాలహర్వి తిమ్మప్ప, పొనకలదిన్నె పావని, ఐఓఆర్డి సంతోష్ పాల్గొన్నారు.

బీఈడీ సెమిస్టర్ పరీక్ష కేంద్రాల తనిఖీ

విశాలాంధ్ర, కర్నూల్ ఎడ్యుకేషన్ : రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో బిఈడి సెమిస్టర్ పరీక్షలు రాయలసీమ యూనివర్సిటీ వైఛాన్సిలర్ ఎన్‌టికె నాయక్ బుధవారం పరీక్ష కేంద్రాలను తనిఖీ .. దాదాపు 4479 విద్యార్థులకు గాను 4050 విద్యార్థులు హాజరైనట్టు తెలిపారు. ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా ప్రత్యేకమైన చర్యలు తీసుకున్నారన్నారు. అలాంటి జరుగుతే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదన్నారు ఉమ్మడి జిల్లాలో దాదాపు 17 కళాశాలలో పరీక్షలు నిర్వహించినట్టు వారు తెలిపారు.

ద్విచక్ర వాహన దొంగలు అరెస్టు

విశాలాంధ్ర (కౌతాళం) .. బదినేహాలు గ్రామంలో బుధవారం గ్రామంలోని ఆదోని రోడ్డులో పొన్నూరు భాష మరియు మల్లికార్జున వద్ద నుండి ఏడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ అశోక్ కుమార్, ఎస్సై సిబ్బంది దాడి చేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా సిఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ నిందితులు కౌతాళం గ్రామంలో గ్రామీణ ప్రాంతాలలోని ద్విచక్ర వాహనాలను దొంగలించడం జరిగిందన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు ప్రత్యేక ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టడంతో నిందితులు వన్నూరు భాష, మల్లికార్జున బదినేహాలు ఉన్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో వెళ్లి దాడి చేసి పట్టుకున్నట్లు వివరించారు. నిందితులను కోర్టులో హాజరు పరచగా రిమాండ్‌కు పంపారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన

విశాలాంధ్ర మద్దికెర .. మద్దికెర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు శ్రీ లక్ష్మి, రాగిణిల ఆధ్వర్యంలో హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు మంజుల, ఐశ్వర్య, అంజలి ఆశా కార్యకర్తలు బుధవారం మద్దికెర కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు కౌమారుల మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. వైద్యాధికారులు మాట్లాడుతూ, ప్రతి 20 మంది కౌమారులలోలో ఒకరు డిప్రెషన్ కు లోనవుతున్నారని, ఎక్కువగా 15 నుండి 24 ఏళ్ల వయసులోని వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, దీనికి కారణం లింగ వివక్షత, శారీరక, మానసిక మార్పులతోపాటు కౌమారులు తొందరగా కృంగిపోవడం, తీవ్రమైన ఒత్తిడికి గురికావడం జరుగుతుందని తెలిపారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర, జిల్లా పరిషత్ కర్నూల్ మండల పరిధిలోని గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ను లబ్ధిదారులకు సరైన సమయంలో అందజేయాలని అధికారులకు కర్నూలు ఎంపీడీవో రఘునాథ్ తెలియజేశారు.బుధవారం కర్నూల్ జిల్లా పరిషత్ ఆవరణంలోని కర్నూలు ఎంపీపీ మీటింగ్ హాల్‌లో మండలంలోని గ్రామ కార్యదర్శిలు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రఘునాథ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను నవంబర్ 1వ, తేది న ఉదయం 6 గంటలకు ప్రారంభించి సాయంత్రం ఐదు గంటలలోపు పంపిణీ చేసే విధంగా కృషి చేయాలని సంబంధిత అధికారులకు పిలుపునిచ్చారు. వికలాంగులు, తీవ్రమైన అనారోగ్య సమస్యలు కలిగిన వారికి, మంచానికే పరిమితమైన వారికి గ్రామ సచివాలయం సిబ్బంది నేరుగా ఇంటి దగ్గరే పంపిణీ చేయాలని ఆదేశించారు.

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆసుపత్రిలో త్వరలో యాక్షన్ ప్లాన్

విశాలాంధ్ర, కర్నూలు వైద్యశాల: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నూతన సూపరింటెండెంట్‌గా డాక్టర్ కే.వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించినందుకు పలువురు వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది రాజకీయ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో పలువురు వైద్యులు ఆసుపత్రి సిబ్బంది నా దృష్టికి కొన్ని సమస్యలు తీసుకొచ్చారు వాటికి త్వరలో కార్యాచరణ రూపొందించి వీలైనంత వాటికి పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది సమయపాలన ఉండి ప్రతి ఒక్కరు వారి యొక్క విధులను ఆచరించి సక్రమంగా నిర్వహించాలని వారికి సూచించినట్లు తెలిపారు.ఆసుపత్రిలో త్వరలో యాక్షన్ ప్లాన్ రూపొందించి పలు విభాగాలకు ఆకస్మిక తనిఖీ చేస్తాను అని అన్నారు.ఆసుపత్రిలో అన్ని విభాగాలకు సంబంధించిన ప్రపోజల్స్ తీసుకొని ఆయా విభాగాలకు సంబంధించిన అభివృద్ధి పనులను త్వరలో చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి కేఎంసీ వైస్ ప్రిన్సిపల్, డా.హరిచరణ్, రేడియాలజీ విభాగాధిపతి, డా.రాధారాణి, జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్, డా.లక్ష్మీబాయి, యురాలజీ హెచ్ఓడి, డా.సీతారామయ్య, అనస్తీసియ హెచ్ఓడి డా.విశాల, ఆర్ఎంహెచ్ సూపరిండెంట్, డా.పృధ్వి వెంకటేశ్వర్లు, డిప్యూటీ సిఎస్ఆర్ఎమ్, డా.హేమనలిని పాల్గొన్నారు.

షాడో ఎమ్మెల్యే అంటూ అసత్య ప్రచారం చేయడం తగదు

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు నియోజకవర్గంలో షాడో ఎమ్మెల్యే అంటూ అసత్య ప్రచారాలు చేయడం తగదని రియల్ ఎస్టేట్ వ్యాపారి బాసర్ల చంద్రశేఖర్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కాంప్లెక్స్ లో మీడియా ప్రతినిధుల సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడారు. ఇటీవల కొన్ని ఛానళ్లలో నన్ను షాడో ఎమ్మెల్యే, అంతా అతనే అంటూ నిరాధార ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తున్నా. వ్యాపారపరంగా నాకు నష్టం కలిగే విధంగా ప్రచారాలు చేసిన మీడియాపై పరువు నష్టం దావా వేస్తున్నట్లు తెలిపారు. ఆ ఛానళ్లకు 3 రోజులు గడువు ఇస్తున్నాను. అంతలోగా నాపై చేసిన తప్పుడు ఆరోపణలను ఆధారాలు తో నిరూపించాలి... లేకపోతే న్యాయపోరాటం చేస్తామని చెప్పారు. నేను గత 40 ఏళ్ల క్రితం మద్యం కాంట్రాక్టర్‌గా వ్యాపారం కోసం ఎమ్మిగనూరుకు స్థిరపడ్డాను. వ్యాపారంలో అనేక మందికి ఉపాధి అవకాశాలు కల్పించాను. కానీ ఎవరి భూములు లాక్కోలేదు. ఎవరిపై దౌర్జన్యం చేయలేదు. వ్యాపారంలో నాకు గిట్టని వారు నన్ను దెబ్బతీయాలని కొందరు కుట్రచేసి ఉండవచ్చు. అందులో మీడియాను వాడుకొని లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారు.వారి మాటలు నమ్మి విలువ కోల్పోవద్దని సలహా ఇచ్చారు. అధికారులను కంట్రోల్ చేస్తున్నానని డబ్బులు వసూలు చేస్తున్నారని అసత్య ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజమో సమాధానం చెప్పాలన్నారు. ఇసుక మద్యం,ఇటుకల బట్టీలు, ఎర్ర మట్టి వ్యాపారులు నుండి డబ్బులు తీసుకున్నట్లు చెప్పడం అవగాహన లేని మాటలన్నారు. గతంలో ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి, బాలనాగిరెడ్డితో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డితో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తుంటాను. మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డికు ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడుతో నమ్మకమైన సంబంధం ఉండేది. అదే అనుబంధాన్ని బీవీ జయ నాగేశ్వర రెడ్డి కొనసాగిస్తున్నారు అన్నారు. నేను తప్పు చేసినట్లు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమే అన్నారు.

జూనియర్,డిగ్రీ కళాశాలలను ప్రభుత్వపరం చేయాలి

విశాలాంధ్ర-వెలుగోడు: పట్టణంలోని జూనియర్, డిగ్రీ కళాశాలలను ప్రభుత్వ పరం చేయాలని విద్యార్థి యువజన సంఘాల జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు శివశంకర్ డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు బుధవారం కాలేజీ ఎదుట ఆందోళన నిర్వహించారు. గతంలో వెలుగోడు గ్రామ ప్రజలు విద్యావంతులు ఎందరో మేధావులు కలిసి కళాశాలలకు ఆర్థిక వనరులను సమకూర్చి వెలుగోడు మండల ఎడ్యుకేషన్ సొసైటీ ఆర్గనైజేషన్ స్థాపించి ఆర్గనైజేషన్ ద్వారా డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలు ఎయిడెడ్ కళాశాలలుగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలి ఆదిపత్యాల కోసం ప్రయత్నాలు చేయడం బాధాకరమైన విషయం అన్నారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ కళాశాలలను ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండల నాయకులు గణేష్, రహంతుల్లా, అరుణ్ కుమార్, వినోద్, వెంకటేష్, శివకృష్ణలు పాల్గొన్నారు.

ఉచిత దీపం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

విశాలాంధ్ర - నంద్యాల : ఉచిత దీపం పథకాన్ని ప్రతి వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు అర్హులైన పేద కుటుంబాలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలుపుతూ ఈ పథకం క్రింద అర్హత పొందాలంటే గ్యాస్ కనెక్షన్ వినియోగంలో ఉండవలెనని, ఆధార్ నెంబర్, బియ్యం కార్డ్ కలిగి, వినియోగంలో వున్న గ్యాస్ కనెక్షన్, బియ్యం కార్డు, ఆదార్ కార్డ్ అనుసంధానమైన డేటా మిగతా డిపార్ట్మెంట్ డేటాబేస్ సరిచూసుకొని అర్హులైన లబ్దిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయబడుతుందన్నారు. లబ్దిదారులు ముందుగా సొమ్ము చెల్లించి గ్యాస్ సిలిండర్ పొందాలని, సిలిండర్ డెలివరి అయిన తర్వాత 24 గంటల నుండి 48 గంటల లోపు లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలో నగదు జమ అవుతుందని తెలిపారు.

అవుకు ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు

విశాలాంధ్ర-అవుకు: పట్టణంలోని 30 పడకల ఆసుపత్రి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. బుధవారం సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఆసుపత్రులోనీ వార్డులను పరిశీలించి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో కొన్ని వైద్య పరికరాలు అందుబాటులో లేవని వీటిని సమకూర్చడానికి దాదాపు రూ.20 లక్షల అవసరం అవుతుందని, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అభినయ్ మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.

రావూస్ కళాశాల విద్యార్థులకు గోల్డ్ మెడల్

విశాలాంధ్ర -నంద్యాల : 4వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీనియర్, 2వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ సబ్ జూనియర్ లెవెల్ నందు తైక్వాండో 2024 చాంపియన్ షిప్ ఈ నెల 26, 27 తెనాలి నందు నిర్వహించిన పోటీలలో రావూస్ కళాశాల విద్యార్థులు ఇద్దరు గోల్డ్ మెడల్ సాధించినట్లు కళాశాల చైర్మెన్ ఏఎంపీ అప్పారావు, డైరెక్టర్ మోనిచంద్ర తెలిపారు. పి.పవన్ తేజ జూనియర్ ఎంపీసీ జూనియర్ బాయ్స్ వెయిట్ యు-53 కాటగిరి నందు గోల్డ్ మెడల్, ఎం.జయ పార్థవ జూనియర్ బాయ్స్ వెయిట్ యు-78 కాటగిరిలో గోల్డ్ మెడల్ సాధించడమే కాకుండా త్వరలో జరుగు సౌత్ జోన్ నేషనల్ లెవెల్ చాంపియన్ షిప్కు అర్హత సాధించారని తెలిపారు. రావూస్ కళాశాల విద్యార్థులు ర్యాంకులు సాధించడమే కాకుండా వివిధ రకాల గేమ్స్, స్పోర్ట్స్ నందు ప్రతి సంవత్సరం మెడల్స్ సాధిస్తున్నారని హర్షం వ్యక్తం చేసారు.

ఘనంగా మరియ తల్లి పండుగ...!

విశాలాంధ్ర-మిడుతూరు : మండలంలోని ఉప్పలదడియ గ్రామంలోని ఆర్.సీ.యం విచారణ దేవాలయంలో విచారణ గురువులు ఫాదర్ డి మధు బాబు ఆధ్వర్యంలో బుధవారం మరియ తల్లి పండుగ ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా కర్నూలు మేత్రాసన కాపరి గోరంట్ల జ్వాన్నేష్ ముఖ్య అతిథిగా హాజరై దివ్య బలి పూజను సమర్పించారు. ముందుగా భారీ ఊరేగింపు నడుమ పూలతో విచారణ సంఘస్తులు ఘన స్వాగతం పలికారు.

ఘనంగా న్యూక్లియస్ జూ.కళాశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర-నంద్యాల అర్బన్: పద్మావతి నగర్‌లో గల న్యూక్లియస్ జూనియర్ కళాశాల వార్షిక దినోత్సవాన్ని ఆర్‌కే ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల యాజమాన్యం మురళీధర్ రెడ్డి, డైరెక్టర్ వాసుదేవరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. విద్యార్థులు కష్టపడి చదవి మంచి మార్కులు సాధించి కళాశాలకు, వారి తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలన్నారు. 2024లో జూనియర్ ఎంపీసీ విభాగంలో అత్యధికంగా స్నేహలత రెడ్డి, తస్నీమ్, కార్తీక, అలీనా కాటూన్, 465/470 మార్కులు, జూనియర్ బైపీసీ విభాగంలో మహీన్ 435/440 మార్కులు, జూనియర్ సీఈసీ విభాగంలో సాదియా సుల్తానా 480/500 మార్కులు సాధించారన్నారు. ప్రముఖ తెలుగుకవి, శత సన్మాన గ్రహీత కొప్పుల ప్రసాద్‌ని ఘనంగా సత్కరించారు. కళాశాల డైరెక్టర్ వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.

రిటెల్ మండి మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా జక్కా శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర - బనగానపల్లె: రిటెర్డ్ మండి మర్చంట్స్ అసోసియేషన్ బనగానపల్లె మండల అధ్యక్షునిగా జక్కా శ్రావన్ కుమారుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా వాణిజ్య విభాగాల అధ్యక్షులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య సహకారంతో బుధవారం ఎన్నికలు నిర్వహించారు.

టార్పాలిన్ పట్టాల పంపిణీ..

విశాలాంధ్ర-బనగానపల్లె : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, మండల చైర్మన్ సైఫుల్లా ఆధ్వర్యంలో బనగానపల్లె పెండెకంటి నగర్ బుడగ జంగాల కాలనీలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న 11 మంది సంచార జాతుల వారు వర్షాలకు గుడిసెలు తడుస్తూ ఇబ్బందులు పడుతున్న కారణంగా టార్పాలిన్ పట్టాల పంపిణీ చేశారు. జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, బనగానపల్లె మండల రెడ్ క్రాస్ చైర్మెన్ సైఫుల్లా, రెడ్ క్రాస్ సభ్యులు హనుమంతు, జహీర్ భాష, దాదా పీర్, రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ రాజు నాయక్ పాల్గొనడం జరిగినది.

4 వేల లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

విశాలాంధ్ర-అవుకు: మండలంలోని గడ్డమేకులపల్లి, రామవరం, గుండ్ల సింగవరం గ్రామాల పరిసర ప్రాంతాల్లోని సారా బట్టీలపై బుధవారం దాడి చేసి బెల్లం ఊటను నేలపాలు చేసినట్లు బనగానపల్లి ఎక్సైజ్ సీఐ వర్ధనాదేవి తెలిపారు. నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి రవికుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ రాముడు ఆదేశాల మేరకు నంద్యాల డీ ఎఫ్ టీ ఇన్స్పెక్టర్ లక్ష్మణ దాస్ సిబ్బందితో కలిసి దాడులు చేశామన్నారు.

ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు : మంత్రి

విశాలాంధ్ర-బనగానపల్లె : బనగానపల్లి నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి కార్యాలయంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ చెడు పై విజయానికి ప్రతీకగా రాక్షసుడైన నరకాసుని వద్దకు ప్రతికగా హిందూ సోదరులు భక్తి శ్రద్ధలతో దీపావళి పండగ జరుపుకోవడం జరుగుతుందిని తెలిపారు. వైఎస్ జగన్ ప్రభుత్వంలో ప్రజలు చిమ్మ చీకట్లో అనుభవించారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి నాయకత్వంలో రాష్ట్రానికి వెలుగులొచ్చా యన్నారు. దీపావళి పండగ సందర్భంగా ఎన్నికల హామీల మేరకు మహి ళలకు 3 ఉచితగ్యాస్ సిలిండర్లు కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసం 84 దరఖాస్తులు

విశాలాంధ్ర-రుద్రవరం: రైతులు భూ సమస్యలను పరిష్కరించాలంటూ 84 మంది రైతులు దరఖాస్తులను అందజేయడం జరిగిందని తహసిల్దారు మల్లికార్జునరావు అన్నారు. బుధవారం మండలంలోని టి.లింగం దీన్నే గ్రామంలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు భూ సమస్యలకు సంబంధించి 84 దరఖాస్తులను అందజేశారన్నారు. వీటి పరిష్కారం కోసం దర ఖాస్తులను ఆన్లైన్ చేసి ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందన్నారు. గ్రామ సభలో సర్వేయర్ వెంకటరమణ. వీఆర్వోలు పుల్లయ్య, రవి, గ్రామ సర్వే మల్లి, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

అహోబిలంలో మాజీ ఉపరాష్ట్రపతి సతీమణి పూజలు

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ: ప్రసిద్ధ వైష్ణవ పుణ్యక్షేత్రం అహోబిల క్షేత్రాన్ని బుధవారం మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు సతీమణి ఉషా నాయుడు సందర్శించి లక్ష్మీనరసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎగువ, దిగువ అహోబిలం క్షేత్రాలలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి వారిని, చెంచు లక్ష్మి అమ్మవారిని ఆమె దర్శించుకున్నారు. వేద పండితులు వారి గోత్ర నామాలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆమె రాక సందర్భంగా రూరల్ ఎస్సై హరి ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.